నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
గురువారం | 05 అక్టోబర్ 2023 పేజీలు 8

### శ్రీశైలం డ్యాంకు నిలిచిపోయిన
# వరద నీరు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**

కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం డ్యాం కు వరద ప్రవాహం బుధవారం సాయంత్రం నుంచి పూర్తిగా నిలిచిపోయింది. మధ్యాహ్న సమయం వరకు స్వల్పంగా వరద ప్రవహించింది. బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 1000 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,360 క్యూసెక్కులు,హంద్రీనీవా సుజలా స్రవంతికి 1,688 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ వినియోగానికి 1,104 క్యూసెక్కులు మొత్తంగా 5,293 క్యూసెక్కుల నీరు విడుదలైంది. 24 గంటల వ్యవధిలో భూగర్భ విద్యుత్ కేంద్రంలో మిగతా 2లో

### రూ.4.41 కోట్లతో
## సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్
# యూనిట్ మంజూరు

- చిరుధాన్యాల ఆహార పదార్థాలతో ఆరోగ్యం పదిలం
- నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్



మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

ప్రజలందరూ చిరుధాన్యాల ఆహార పదార్థాలను వినియోగించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంఆ వివిధ జిల్లాల్లో రూ.2958.69కోట్లతో ఏర్పాటు చేయనున్న 7 పరిశ్రమల యూనిట్లు, 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు , 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్‌కు వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం, భూమిపూజ చేసే కార్యక్రమాలను మిగతా 2లో



వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన వర్చువల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎంపీ తదితరులు

### చిరుధాన్యాల సాగుకు
# ప్రభుత్వం ప్రోత్సాహం



వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సీఎం జగన్

- రూ.4.41 కోట్లతో మిల్లెట్ యూనిట్ ఏర్పాటు
- ఆదోని మండలం చిన్నపెండేకల్లు గ్రామం వద్ద ఏర్పాటు
- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో పాల్గొన్న కర్నూలు కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో భాగంగా రాష్ట్రంలో 13 సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఆదోని మండలం చిన్నపెండేకల్లు గ్రామం వద్ద రూ.4.41కోట్లతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌క సీఎం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు పండించే రైతులకు సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ఎంతగానో తోడ్పతుందున్నారు. కర్నూలు ఎంపీ సంజీవకుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ఆదోని ప్రాంతంలో ఇలాంటి ప్రాసెసింగ్ యూనిట్ల అవసరాన్ని గుర్తించి ప్రభుతువం ఆదిశగా చర్యలు తీసు కుంటోందన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు మిగతా 2లో



పాల్గొన్న అధికారులు,ప్రజాప్రతినిధులు

### కర్నూలు ప్రజల భవిష్యత్తుకు
# నాది గ్యారెంటీ : టి.జి భరత్

- నగరంలోని 24వ వార్డులో పర్యటించిన టి.జి భరత్



మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తున్న టిజి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :**

కర్నూలు ప్రజల భవిష్యత్తుకు తాను గ్యారెంటీ ఇస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని 24 వ వార్డు పరిధిలోని లక్ష్మీ నగర్లో ఆయన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి తెదేపా మినే మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు మిగతా 2లో

### భక్తుల రద్దీకి అనుగుణంగా
# చర్యలు చేపట్టండి



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

- శ్రీశైల దేవస్థానం ఈవో డి. పెద్దిరాజు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**

భక్తుల రద్దీకనుగుణంగా ఎప్పటికప్పుడు ఆయా సౌకర్యాల పట్ల అన్ని విభాగాల వారు చర్యలు చేపట్టాలని శ్రీశైల దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు అధికారులను ఆదేశించారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఈవో మాట్లాడుతూ సామాన్య భక్తుల సౌకర్యార్థం మరిన్నీ డార్మిటరీలు, శౌచాలయాలు, నిర్మించేందుకు అంచనాలను రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా వారాంతపు రోజులలో సిబ్బందికి ప్రత్యేక మిగతా 2లో

## శ్రీశైలం డ్యాంకు నిలిచిపోయిన వరద నీరు

(మొదటిపేజీ తరువాయి)

0.587 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశారు.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 855.80 అడుగులకు చేరుకోక నీటి నిల్వ సామర్థ్యం 95.1368 టీఎంసీలుగా నమోదయింది.

## చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి, డీఆర్డీఏ పీడీ నాగశివలీల, జిల్లా వ్యవసాయాధికారి రామచంద్రయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రజల భవిష్యత్తుకు నాది గ్యారెంటీ : టి.జి భరత్

(మొదటిపేజీ తరువాయి)

గ్యారెంటీ ఇస్తున్నారన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా, అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చేస్తానని చెబుతున్నారన్నారు. ఇక కర్నూలు ప్రజల కోసం తాను గ్యారెంటీ ఇస్తున్నట్లు చెప్పారు. కర్నూల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పరిపాలన సాగిస్తానన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తాను షఉ్యరిటీ ఇస్తానన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత తనదన్నారు. ప్రజలు ఆలోచించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామని ప్రజలు హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ప్రజలకు టి.జి భరత్ సూచించారు. ఈ సందర్భంగా తమ వీధుల్లో డ్రైనేజీలు నిర్మించాలని, త్రాగునీరు కలుషితం అవుతుందని ప్రజలు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవణమ్మ, నేతలు వెంకటేశ్వర్లు, రాధ, రవి కుమార్, లక్ష్మణ్ రావ్, గోపాల్, శ్రావణ్, నందకిశోర్, అజయ్, షేక్ షా, భాను, అహ్మద్ వలి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

విధులు కేటాయించాలని, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ఆలయం, ఆర్జితసేవలు, అన్నప్రసాద వితరణ మొదలైనచోట్ల సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలన్నారు. ఎటువంటి ఆలస్యం లేకుండా క్యూకాంప్లెక్స్లోని భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం అందజేస్తుండాలన్నారు.పార్కింగు సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా స్థానిక పోలీస్ శాఖ అధికారులతో తగు సమన్వయం చేసుకోవాలని భద్రతా పర్యవేక్షకుడిని ఆదేశించారు. దేవస్థానం నిర్వహిస్తున్న వివిధ విరాళ పథకాలకు మరింతగా దాతల సహకారాన్ని పొందేందుకు తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6,8 తేదీల్లో వాక్ ఫర్ స్పేస్ వీక్ కార్యక్రమం

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి:** ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023లో భాగంగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(షార్) శ్రీహరికోట ఆధ్వర్యంలో ఈ నెల 6, 8వతేదీల్లో కర్నూలు నగర పరిధిలోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. 6వతేదీ నుంచి 8వతేదీ వరకు వాక్ ఫర్ స్పేస్ వీక్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రాత, క్విజ్, చిత్రలేఖనం, డిజైన్ ఛాలెంజ్, స్పీచ్ పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రమేయంతో ఎగ్జిబిషన్ను, వివిధ పోటీలను నిర్వహించనున్నారు. అలాగే సీనియర్ ఇస్రో శాస్త్రవేత్తల వ్యక్తిగత ఉపన్యాసాలు, వీడియో ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల నిర్వహకులు తెలిపారు. కర్నూలు నగర ప్రజలు, విద్యార్థులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.

## 'భాష్యం' అక్రమాలను అరికట్టండి



మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నగరంలో భాష్యం విద్యా సంస్థలు చేస్తున్న అరికట్టాలను ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని కృష్ణానగర్లో భాష్యం పాఠశాల లో అక్రమంగా చేస్తున్న అడ్మిషన్లను ఏబీవీపీ నాయకులు అడ్డుకున్నారు. క్యాంపస్లో 7వతరగతి వరకే అనుమతి ఉన్నా భాష్యం యాజమాన్యం 10వతరగతి వరకు తరగతులు నిర్వహిస్తుండటం చాలా దారుణమన్నారు. విద్యార్థులను ఏబీవీపీ నాయకులు బాయికాట్ చేయించారు. అక్రమ అడ్మిషన్ల గురించి విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. విద్యాశాఖ అధికారులు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రూ.4.41కోట్లతో
# సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్తో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్బాషా, ఎమ్మెల్యే శిల్పా, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్కుమార్రెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబీబుల్లా, మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ రామలింగారెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ, తదితరులు పాల్గొని వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో రూ.4.41కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్కు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి వర్చువల్గా శంకుస్థాపన చేశారన్నారు. మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ పూర్తయితే చిరుధాన్యాలు సాగుచేసే రైతులందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజలందరూ చిరుధాన్యాలను ఆహార పదార్థాలుగా వినియోగించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తుల రైతులు ప్రోత్సహించాలన్నారు. పోషక విలువలు కలిగిన చిరుధాన్యాల పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలు ఇస్తుందన్నారు. పాపిరెడ్డి, ఎంపీ పోచాలు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి చిరుధాన్యాలు ఎంతగానో తోడ్పాడుతాయన్నారు. ఆర్బీకెల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులతో పాటు రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారన్నారు. నంద్యాల జిల్లా చిరుధాన్యాల ఉత్పత్తికి పేరుగాంచిందన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు చెంది చిరుధాన్యాలు వినియోగించడం ఒక భాగమైందన్నారు. చిరుధాన్యాల సాగు పెంపుకు సంబంధించి నంద్యాల నియోజకవర్గంలో సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి రైతులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాయమాల్పురం గ్రామంలో రూ.4.41కోట్లతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ శిలాఫలాకాన్ని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు ఆవిష్కరించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన గంగుల

**శిరివెళ్ళ, మేజర్న్యూస్ :** ఆళ్ళగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రామతీర్థం పుట్టాలమ్మ చైర్మెన్ గంగుల మనోహర్రెడ్డి బుధవారం ప్రారంభించారు. జగనన్న సురక్ష డాక్టర్ సాయి భవ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం రామతీర్థం పుట్టాలమ్మ చైర్మెన్ గంగుల మనోహర్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి మెరుగైన వైద్యం అందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉచిత మందులను అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్యాధునిక పరికరాలతో



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గంగుల మనోహర్రెడ్డి

రక్త పరీక్షలు, థైరాయిడ్, బిపి చూస్తారన్నారు. ప్రముఖ డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఉచిత మందుల పంపిణీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గంథం రాఘవరెడ్డి, ప్రముఖ వైద్యులు, ఎఎన్ఎ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణ్మా పై
## వర్క్షాప్

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఐసీడీఎస్ ఆర్జేడీ కార్యాలయంలో 6వ రాష్ట్రీయ పోషణ్మా-2023 సంవత్సరం వర్క్షాప్ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసీడీఎస్ ఆర్జేడీ పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ మహిళ కమీషన్ సభ్యురాలు రుఖియాబేగం, లక్ష్మీదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ పోషణ్మా కార్యక్రమం ఆవశ్యకతపై అంగన్వాడి సిబ్బందికి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ వర్క్షాప్లో ఐసీడీఎస్ అధికారిణి వెంకటలక్ష్మమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ అయిపోయింది జగన్
### - టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్న్యూస్ :** ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ నేత సిఎం జగన్మోహన్రెడ్డి గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అడిగి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశావని నీ ఛాన్స్ అయిపోయిం



దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి

దని, రానున్న రోజుల్లో టీడీపీదే అధికారమని టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల కేంద్రంలో తిక్కారెడ్డి ఆధ్వర్యంలో పెద్దకడుబూరు మండల నాయకులు, ఇంచార్జ్లు, బూత్ కన్వీనర్లు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. దీక్షలనుద్దేశించి తిక్కారెడ్డి మాట్లాడుతూ, జగన్ రెడ్డి తుగ్లక్ పాలన చేస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబు చేసిన తప్పేంటో ఆధారాలతో నిరూపించాలని జగన్కు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో సీఎంకు తగిన బుద్ధి చేబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ప్యాలకుర్తి తిక్కారెడ్డి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దివాకర్రెడ్డి, చెన్నబసప్ప, వెంకటపతి రాజు, ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయ రామిరెడ్డి, మాధవరం సాయి కుమార్, మాజీ సర్పంచు నరసింహులు, వగరూరు పవన్ కుమార్, మారెప్ప, ఏబు, నరసింహులు, కేశన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- తాగునీటి సమస్యను పరిష్కరించేందుకే రెండు బోర్లు ఏర్పాటు
- సర్పంచ్ నాగులు నాయక్, వైసిపి నాయకులు శివశంకర్ నాయక్

**ఆత్మకూరు, మేజర్న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సహకారంతో గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తు ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ నాగులు నాయక్, వైసిపి నాయకులు శివశంకర్ నాయక్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎస్ఎన్తాండా గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి కోసం రెండు బోర్లు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగులు నాయక్, వైసిపి నాయకులు శివశంకర్ నాయక్లు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉండడం వల్ల ఎమ్మెల్యే శిల్పా దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, ఆయన ఆదేశాల మేరకు రెండు బోర్లు వేయించడం జరిగిందన్నారు.



ఎస్ఎన్ తాండాలో బోర్లు వేయిస్తున్న సర్పంచ్ నాగులు నాయక్, వైసిపి నాయకులు శివశంకర్ నాయక్

గతంలో బావుల ద్వారా కనెక్షన్ తీసుకొని నీటి సమస్యను పరిష్కరించామని, శాశ్వత పరిష్కారం కోసం రెండు బోర్లను వేయించడం జరిగిందన్నారు. శిల్పా సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి అంటూ జరిగిందంటే అది శిల్పా చనువేనని అన్నారు. మారుమూల ప్రాంతంలో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మా గ్రామంలో వెలుగులు నింపిన శిల్పాకు రుణపడి ఉంటామని అన్నారు. నమ్మకంతో ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా శిల్పా అండదండలతో పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు తనిఖీ


మద్యం దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ మరియు కర్నూల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు మద్యం షాపులను సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుండి ప్రొబిషనల్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె నారాయణ, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, అయ్యప్ప కుమార్ తనిఖీచేశారు. బుధవారం వారు చాగలమర్రి,ఆళ్లగడ్డలోని అన్ని మద్యం షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో నిర్ణీత ధరకు మద్యం అమ్మకాలు మరియు అడిగిన బ్రాండ్లు అమ్మకాల మద్యం స్టాక్ తనిఖీలు నిర్వహించి, మద్యం దుకాణంలో మేనేజర్లు సేల్స్ మెన్ లకు స్టాకు విలువలకు సంబంధించి విధివిధానాలను గురించి సూచించినట్లు మరియు దుకాణంలో పనిచేసే సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయాలను పాటించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని అలాగే కొద్ది మంది సిబ్బంది రాత్రి వేళలో సమయపాలన పాటించలేదన్న ఫిర్యాదులు అందుతున్నాయని అట్టి వారిని గుర్తించి విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాల్లో బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాటు చేయడానికి ఆస్కారం లేకుండా తనిఖీలు చేయడం జరిగిందన్నారు ఆన్లైన్ యాప్ ద్వారా నిలువగల స్టాకును సిబ్బంది సహాయంతో నిషితముగా పరిశీలించామన్నారు అలాగే ప్రభుత్వం మద్యం దుకాణాల్లో డిజిటల్ అమ్మకాలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందన్నారు.




# నగరంలో చోరీ కేసు నమోదు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆద్యితనగర్‌లో నివాసముంటున్న మహబూబ్‌బాష ఇంట్లో దొంగలు పడి 6తులాల బంగారు నగలను అపహరించుకొని వెళ్లినట్లు 4వ పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆదిత్యనగర్‌లో నివాసమంటున్న మహబూబ్‌బాష ఈ నెల 1వతేదీ ఉదయం హైదరాబాద్‌కు కుటుంబ సమేతంగా వెళ్లారు. తిరిగి రాత్రి ఇంటికి వచ్చే సరికి తాళాలు పగులగొట్టి ఉండటం, ఇంట్లో లైట్లు వెలుగుతుండటం చూసి అనుమానం వచ్చి బీరువాను పరిశీలించారు. అయితే బీరువాలో ఉన్న మొత్తం 6తులాల బంగారు నగలు దొంగలు అపహరించుకొని వెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు బుధవారం 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి..బుగ్గన అర్జున్‌రెడ్డి


బుగ్గన అర్జున్‌రెడ్డికి అభివృద్ధి పనుల గురించి వివరిస్తున్న నాయకులు

**ప్యాపిలి,మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అహర్నిషలు కష్టపడుతున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నిర్దేశించిన సమయంలోపు జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి కాంట్రాక్టర్లకు ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని హుశేనాపురం గ్రామంలో నిర్మిస్తున్న వెటరర్నీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణపనులను, వెంగళాంపల్లె గ్రామం పెద్దచెరువుకు నీళ్ళు నింపే కార్యక్రమం, టూరిజం హోటల్ నిర్మాణ పనులను బుగ్గన అర్జున్‌రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా చెరువు ఆయకట్టు కింద ఎన్ని ఎకరాల పొలం ఉందన్న విషయాన్ని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుగ్గన అర్జున్‌రెడ్డి వెంట మంత్రి పిఏ ప్రతాప్‌రెడ్డి, ప్యాపిలి జడ్పిటిసి బోరెడి శ్రీరామ్‌రెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, నాయకులు మహేశ్వరరెడ్డి, ప్రేమసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, జలదుర్గం సోషల్‌మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్‌భాషా, వెంగళాంపల్లె గ్రామ సర్పంచ్ రంగస్వామి, ఎంపిటిసి రామనానాయుడు, సుధాకర్‌గౌడ్, మద్దయ్య, మస్తాన్‌వలి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నిజాముద్దీన్, ఏనుగుమర్రి శంకర్, పూజారి శీను తదితరులు ఉన్నారు.

# మద్యం దుకాణం ఆకస్మిక తనిఖీ


ముత్యాలపాడు లోతనిఖీలు చేస్తున్న స్క్వాడ్ అధికారులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో గల ప్రభుత్వ మద్యం దుకాణాన్ని సత్యసాయి జిల్లా ఎక్సైజ్ స్క్వాడ్ అధికారులు బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలోని వివిధ రికార్డులను, స్టాక్‌ను పరిశీలించారు. సందర్భంగా మద్యం కొనుగోలు చేసే వ్యక్తులను అధిక ధరలకు విక్రయిస్తున్నారా లేదా అని ఆరా తీసారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ కమీషనర్,నంద్యాల జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు.మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు.అలాగే మద్యం దుకాణదారులు సమయపాలన పాటించాలన్నారు. స్క్వాడ్ ఎస్ఐ నారాయణ,ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుళ్ళు అయ్యప్ప,కమాల్,దుకాణ నిర్వహకులు ప్రతాప్ జయచంద్ర, అల్లూరి నరసింహుడు,మహమ్మద్ హుసేన్‌లు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి..!

**ఎమ్మెల్యేకు వినతిని అందించిన సీపీఐ నాయకులు**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 2023 ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాల్లేక రైతులు వేసిన అన్నిరకాలపంటలు ఎండిపోవడం జరిగిందని కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికు వినతిపత్రాన్ని సమర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, నాయకులు పంపనగౌడ్, జి. రంగన్నలు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునేపరిస్థితి నెలకొందన్నారు.జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, రైతులను ఇప్పటికే అప్పులు పాలై, చేసిన అప్పులను కట్టలేక వలసలు వెళ్లడం జరుగుతుందని కాబట్టి ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను రద్దుచేసి ఉల్లి, మిర్చి రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మరో నెలలో రబీ సీజన్ ప్రారంభమవుతుందని ఈ సీజన్లో రైతులకు 90 శాతం సబ్సిడీతో



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

విత్తనాల ఇవ్వాలని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించి కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బజారి, కాజా,ఇస్మాయిల్ మాలిక్,వీరేష్,శంకర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌స్టేషన్ ఆపరేటర్ కుటుంబానికి ఆర్థికసాయం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** మల్యాల విద్యుత్ సబ్‌స్టేషన్ నందు గోవిందు షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అయితే గత నెలలో ఆపరేటర్ మృతి చెందాడు. దీంతో బుధవారం విద్యుత్ అధికారులు, కాంట్రాక్ట్ సిబ్బంది మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ బుధవారం మృతుడి భార్య నాగమణికి రూ. 36,850లు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ రవి, నాగార్జున, నాగరాజు, కాంట్రాక్ట్ కార్మికులు పాండురంగ, గౌస్, గోపి, సాయిపురుషోత్తం, అంకన్నలు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది

# పేకాట స్థావరాల పై పోలీసుల దాడులు

**ఇద్దరు అరెస్ట్.. ఒక బైక్, లక్ష నగదు స్వాధీనం**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు బుధవారం ప్యాపిలి ఎస్సై రాజ్‌కుమార్ తన సిబ్బందితో దాడి చేయగా, ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ఒక బైక్‌ను, రూ. 1, 00,600ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

**ADONI MUNICIPALITY**

**e-Procurement Short Tender Notice**

Roc.No.20/2023-24-E1 Dated:04-10-2023,

Invites Tender Notice under General Funds

Down loading Start date and **Time : 05-10-2023 @ 5.00 PM**

Down loading End date and **Time : 09-10-2023 @ 3.00 PM**

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in**, or Cell No.98499 06650

**Commissioner**
**Adoni Municipality.**

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుందలోని బిసీ కాలనిలో నివాసిస్తున్న బోయలింగప్ప కుమార్తె బోయ రేణుక (18) అనే యువతి ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు.రేణుకతో ఆలూరు మండలం ఆరికేర గ్రామానికి చెందిన కోనేరు నరసింహులతో గత నెల సెప్టెంబర్‌లో వివాహం అయింది.ఆ యువతి పుట్టింటికి వచ్చిందని మతి స్థితిమితం సరిగా లేకపోవడంతో పుట్టింట్లో ఉరి వేసుకోగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ట్యాక్స్ కట్టని మినీబస్సు సీజ్



మినీ బస్సును సీజ్ చేస్తున్న డోన్ ఎంవిఐ క్రాంతికుమార్

**డోన్, మేజర్‌న్యూస్‌:** రోడ్డు ట్యాక్స్ చెల్లించకుండా రోడ్డుపై తిరుగుతున్న తెలంగాణకు చెందిన మినీ బస్సును బుధవారం సీజ్ చేసినట్లు డోన్ మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. సాధారణ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సయమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 23 సీట్ల సామర్థ్యం కలిగిన టూరిస్ట్ మినీ బస్సును ఎటువంటి రోడ్డు ట్యాక్స్ కట్టకుండా తిరుగుతునందున బస్సును సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం మినీ బస్సుకు రూ. 60,680లు జరిమాన విధించినట్లు పేర్కొన్నారు.

## పీకలబెట్టాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్టా గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎం.ఎల్.హెచ్‌పి. అవంతిక. వైద్య సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికివెళ్ళి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌రాలు మూలింటి లక్ష్మి. గ్రామ వైసీపీ నాయకుడు మూలింటి మూకిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆనారోగ్యంతో బాద పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తున్నాడని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు మూకి రెడ్డి. ఉపసర్పంచి నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.


గ్రామంలో వైద్య సేవలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# ఎన్నికల సూపర్‌వైజర్లకు అవగాహన

**డోన్, మేజర్‌న్యూస్‌:** జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించినట్లు తహశిల్దార్ బివిఎన్.విద్యాసాగర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా, ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టిన తరువాత ఎస్ఎస్ఆర్-2024 సవరణ కార్యక్రమంలో భాగంగా డెత్ ఓటర్లు, ప్రస్తుత ప్రదేశం నుండి శాశ్వతంగా వెళ్లిపోయినవారు, డూప్లికేట్ ఓటర్లు వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

సూర్య

గురువారం 05 | అక్టోబరు 2023

# జగనన్న ఆరోగ్య సురక్ష ..అందరికీ రక్ష



వైద్య చికిత్సలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ రక్ష అని ఎంపిపి వీరభద్రుడు,బ్రాహ్మణ పల్లె సర్పంచ్ మహేశ్వరి,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,ఎంపిటీసి బేబమ్మలు అన్నారు. మండల పరిధిలోని మద్దూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసినవైద్యశిభిరంను వారు ప్రారంభించారు. తహశీల్దార్ సుభద్రమ్మ ,ఎంపీడీవో మహబూబ్‌దౌలాలోపర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటర్లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు. ఈ వైద్యశిబిరంలో పాల్గొన్న మద్దూరు, బ్రాహ్మణ పల్లె గ్రామాల ప్రజలకు ప్రత్యేక వైద్యాధికారులు చిన్నపిల్లల వైద్యులు రెడ్డి కిషోర్,జనరల్ సర్జన్ షబ్నం,స్థానిక వైద్యాధికారులు ఇమ్రాన్,సుల్తానాలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని నియోజకవర్గ టాస్క్‌ఫోర్స్ అధికారులు జలవనరుల ఎస్‌ఈ వెంకటరమణ,డిఎల్‌డీఓ జనార్ధన రావులు ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య శిబర ఏర్పాట్లు,వైద్య పరీక్షల నిర్వహణ పరిశీలించారు. జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులా ల్,వైసిపి మండల కన్వీనర్‌కుమార్‌రెడ్డి, ఈఓఆర్‌డి సుదర్శన్ రావు,పంచాయితీ కార్యదర్శి స్వర్ణకుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సిహెచ్‌ఓ రమణమ్మ,ఎంఎల్‌హెచ్‌పిలు,వైద్య,ఆరోగ్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి – బీసీ రాజారెడ్డి

**– పింఛన్ల పంపిణీ 15వ వసంతంలోకి అడుగు**



అంధులకు ఫించన్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బుధవారంనాడు అంధులకు ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం 2009వ సంవత్సరం నుండి సొంత డబ్బులతో అంధులకు ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అప్పటి నుంచి 14 సంవత్సరాలుగా ప్రతి నెల 1వ తేదీనే అంధులకు ఫించన్ అందజేస్తున్నామని నేటి నుంచి దశల వారిగా ఫించన్ అమౌంట్‌ను పెంచుతూ 500చొప్పున 160మందికి ప్రతి నెల 1వ తేదీన 80వేల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ ఫించన్ల పంపిణీ నేడు 15వ వసంతంలోకి అడుగుపెట్టిందని అన్నారు. అంధత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదన్నారు. కంటిచూపుతో చూడలేకపోయినా మనస్సుతో ఊహించి గ్రహించుకొని శక్తిసామర్థ్యాలు వారిలో ఉంటాయన్నారు. నేటి సమాజంలో అంధత్వం అంటే చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరూ వారికి చేయూతనివ్వాలన్నారు. శారీరకంగా బలహీనంగా ఉన్న మానసిక స్థైర్యం వారిలో ఉంటుందని ఎంతో మంది అంధులు బ్రెయిలి లిపిలో ఉన్నత చదువులు చదివి సివిల్ సర్వీసులో కూడా కొలువులు సాధించారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అంధులకు ఏదో ఒక రూపంలో సాయం పడాలనే ఉద్దేశంతోనే ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అర్హులైన అంధులకు ఫించన్‌లు ఇస్తున్నామన్నారు. అనంతరం వారికి భోజన వసతిని ఏర్పాటు చేసి స్వయంగా తానే వడ్డించారు. ఈ కార్యక్రమంలో బొబ్బల నాగేశ్వర రెడ్డి, బలరామయ్య పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు – ఎమ్మెల్యే ఆర్థర్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు తెలిపారు. బుధవారం మండలంలోని శివపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐటిడి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్‌ను పరిశీలించారు. వైద్య సేవల్లో భాగంగా కంటి చూపు కోల్పోయిన వారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా గ్రామాల్లో అనారోగ్యానికి గురైన ప్రతి పేదవారికి బిపి, షుగర్, మలేరియా టైఫాయిడ్, టిబి వంటి అనేక వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అన్ని రకాల మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నాడు నేడుతో వైద్యశాలలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించామన్నారు. డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ కాంతారావు, ఎంపీడీవో మేరి, ఇన్‌చార్జి తహశీల్దార్ పెద్దన్న , వివిధ గ్రామాల నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపిలో రావణ కాష్టంలా.. తాలిబన్ల పాలనగా పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం

**– టీడీపీ మిత్రపక్షమైన పవన్ వారాహీ యాత్రలో అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదు – టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ**

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ఏపిలో పరిణామాలు రావణ కాష్టంలా, తాలిబన్ల పాలన మాదిరిగా ఉన్నాయని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మండిగిరిలోని రాచోటి సుబ్బయ్య కాలనీలో మేము సైతం బాబుతో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ఆమె మాట్లాడుతూ, ఫ్యాక్షనిస్టు ముఖ్యమంత్రి అయితే ఇలాగే ఉంటుందన్నారు. తాను 16 నెలలు జైలుకు వెళ్లి వచ్చారు. కాబట్టి మిగతా వారిని జైలుకు పంపాలని భావిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కుటుంబాన్ని జైలులో పెట్టి మళ్లి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. తనను తాను జగన్ అదః పాతాళానికి తొక్కేసుకుంటున్నారన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు రూ.300 కోట్లు ఖర్చు చేస్తే రూ.3వేల కోట్ల అవినీతి ఏలా సాధ్యమో సీఐడి సంజయ్‌కు తెలియాలన్నారు. లేని రింగ్ రోడ్డులో అక్రమాలు జరిగాయని మరో కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేల కోట్ల ఖనిజ సంపదను తవ్వి విదేశాలకు తరలించారని ఆరోపించారు. నౌకాశ్రయాలు నచ్చిన వారికి కట్టపెట్టారన్నారు. మద్యం అమ్మకాల్లో ఏటా1200 కోట్లు జగన్‌కు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులు వేసి రూ.3వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. ప్రశాంత్ కిశోర్ టీంకు రూ.300 కోట్లు ప్రజాధనం ఏలా ఇచ్చారని ప్రశ్నించారు. సాక్షి దినపత్రికకు రూ.300 కోట్లకుపైగా ప్రకటనలు ఇచ్చారన్నారు. జగన్ నేర స్వభావంతో ఐఏఎస్, ఐపిఎస్ అధికారులకు ఇబ్బందులు తప్పవన్నారు. గతంలో శ్రీ లక్ష్మి ఎల్‌వి సుబ్రమణ్యం, గౌతమ్ సవాంగ్ ఉద్దాంతాలు గుర్తు చేసుకోవాలన్నారు. చంద్రబాబు తప్పు చేశారని మిత్రపక్ష జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదని గుడిసె కృష్ణమ్మ హెచ్చరించారు. టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, .కర్నూలు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రామకృష్ణ, సాదీక్ వలి, బాబురావు, నాగేంద్ర, గిరిధర్, వాల్మీకి నాయకుడు ఈరన్న, బాలు, లక్ష్మీకాంతరెడ్డి, రవికుమార్, పరమేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ చేస్తున్న టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ

# నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆళ్లగడ్డ టిడిపి తరపున బాబుకు తోడుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం మండలానికి చెందిన పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వారితోపాటు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దీక్షలో పాల్గొనడం జరిగింది.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని మిట్టపల్లే గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యాధికారులు ఇళ్ల వద్దకు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం

**ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి**




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలోని ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న ఉద్దేశ్యంతోనే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోసానిపల్లె గ్రామంలో ఎంపిడిఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు టి.రామచంద్రుడు, జడ్పిటిసి రాజ్‌కుమార్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరికి సంపూర్ణ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష నిరంతర కార్యక్రమంగా నిరంతరం రోగులకు రోగనిర్ధారణ చేయడం, సంప్రదింపులు జరపడం, మందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాధవస్వామి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్, రాజశేఖర్, చంద్రకాంత్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఏ సతీష్‌కుమార్, వైద్యులు రాంభూపాల్, శ్రీకాంత్, నిఖిల్, డోన్ సోషల్‌మీడియా(రూరల్) కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు, గ్రామ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నఆరోగ్య సురక్షతోనే పేదలకు సంపూర్ణ వైద్యం



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతోనే పేదలకు సంపూర్ణ ఉచిత వైద్యం అందుతుందని కంభళదిన్నె గ్రామా సర్పంచ్‌రాలు తిమ్మక్క. వైసీపీ నాయకుడు నరసప్పలు అన్నారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంభళదిన్నె గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ. గ్రామీణా ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలు వైద్యం చేయించుకో లేక అనేక ఇబ్బందులకు గురయ్యే వారని, అయితే పేదలకు మేరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. నయంకాని వ్యాధిగ్రస్తులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించి అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో టి. ప్రభాకర్. వైద్యులు డాక్టర్ రవి చంద్ర కుమార్. డాక్టర్ సుస్మిత. స్పెసలిస్టుడాక్టర్ల బాలకృష్ణ. యశ్వంత్. ఎఎన్ మైయిల్ హెల్త్ వర్కర్స్ ఆనందరాజు. పంచాయతీ కార్యదర్శి మహేంద్ర. ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి. ఎఎన్‌ఎంలు. ఆషావర్కర్లు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ అభిమానుల రిలే నిరాహారదీక్షలు



దీక్షలు నిర్వహిస్తున్న నందమూరి బాలకృష్ణ అభిమానులు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు ఖండిస్తూ, పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జీ కె.ఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో 22వ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బాబుకు తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతమంటూ నాలుగు స్తంభాల కూడలి వద్ద నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు మోకాళ్లపై నిల్చోని అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. రిలే నిరాహారదీక్ష శిభిరం వద్ద దీక్షలు చేపడుతున్న వారికి సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారు ఎల్లప్ప సింగం శ్రీనివాసులు, రహంతు ల్లా, రంగస్వామి, నాగేష్, కొత్తిరాళ్ల శేఖర్, శ్రీనివాస్ నాయక్, మోహన్, మధ్యాహ్నామయ్య, వడ్డే పులికొండ, ఉలిగన్న, మహబూబ్ బాషా భాస్కర్, చిన్నారులు సంతోష్, మహిళలు ఈరమ్మ, లక్ష్మీదేవి, శాంతకుమారి, ఉషారాని, ముంతజ్ బేగం, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు .

## ఈనెల 15వ తేదీ నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు



రాష్ట్ర స్థాయి చెస్ పోటీల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఈనెల 15వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఈ పోటీల వివరాల కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పివి సుధాకర్ రెడ్డి ,సోమేశ్వర నాగరాజు రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి మరియు నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రామకృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆరు వయసు కేటగిరీలలో బాల బాలికలకు వేరువేరుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో పాల్గొనే జట్ల ఎంపికలు కూడా ఈ పోటీల ద్వారానే నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు ఈ ఫోన్ నంబర్‌ను 9010 451585 సంప్రదించాలని కోరారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థినీలు

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డి.వనిపెంట సెక్షన్ అధికారి పెద్దన్న తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా అటవీశాఖ అధికారి వినీత్‌కుమార్, రుద్రవరం రేంజర్ శ్రీప్రతి నాయుడు ఆదేశాల మేరకు వన్య ప్రాణుల సంరక్షణవారోత్సవాలలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిలోనికి అక్రమంగా ప్రవేశించి అడవి జంతువులను వేటాడిన,చంపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అలాగే గ్రామాల్లోని పొలాల్లో సంచరిస్తున్న కృష్ణ జింకలని కూడా వేటాడితే కఠిన శిక్ష తప్పదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ర్యాలీనిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంవిజయల క్ష్మి,ఎఫ్‌బీఓలు మదన్,నాగేష్,సుభాష్, ప్రొటెక్షన్ వాచర్లు నరసింహ,రాముడ,ఉపాధ్యాయు లు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## చిన్నపోల్స్‌ను తొలగించేలా చర్యలు తీసుకోండి



తహశిల్దార్ శివరాముడికి అర్జి ఇస్తున్న రైతులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** గత కొన్నేళ్ళ నుండి పొలాలకు వెళ్లేందుకు రస్తా ఉండేదని కాని ప్రస్తుతం డి పట్టా ఉన్న మస్తాన్ రస్తాకు అడ్డుగా చిన్న పోల్స్‌ను నాటడం జరిగిందని, మండల అధికారులు జోక్యం చేసుకొని రస్తాకు అడ్డుగా ఉన్న పోల్స్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని మదార్‌పురం గ్రామ రైతులుబంగ్రోతు కృష్ణమూర్తి, మద్దూరు బస్సన్న, ఆవుల మద్దిలేటి, కురువ లక్ష్మిదేవిలు కోరారు. బుధవారం తహశిల్దార్ కార్యాలయం చేరుకొని తహశిల్దార్ శివరాముడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామ సర్వే నెంబర్లు 715-1బి, 715-1డి, 715-2సి గల సర్వే నెంబర్‌లో సాగుభూమి కలదన్నారు. మా పొలాలకు మదార్‌పురం నుండి బింగిదొడ్డి పోవు రోడ్డులో రైల్వేట్రాక్ దాటిన తరువాత ఉత్తర దిశలో బండి రస్తా కలదని, ఈ రస్తా ఏళ్ళ నాటి ఉందని, అయితే నేడు ఆ రస్తాను డీ పట్టా ఉన్న మస్తాన్ అనే వ్యక్తి రస్తాకు అడ్డుగా పోల్స్‌ను నాటడం జరిగిందన్నారు. కావున పోల్స్‌ను తొలగించి, వెంటనే రస్తా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ క్యాజువాలిటీలో ఆకస్మిక తనిఖీలు



క్యాజువాలిటీలో రికార్డులను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని క్యాజువాలిటీని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ విభాగంలో డ్యూటీ అసిస్టెంట్, డీఏపీ సర్జన్, డీఓఎస్ ఆర్థో, విధుల్లో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో క్యాజువాలిటీ విభాగం ఎప్పుడూ రద్దీగా ఉండే వేళల్లో డాక్టర్స్ లేకపోవడంపై వారిపై విచారణకు ఆదేశిస్తూ ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్లు న్యూటన్‌ఇషాక్, ప్రతీణ్, సత్యానారాయణలకు మెమోలు జారీ చేశారు. ఆసుపత్రి క్యాజువాలిటీ విభాగంలో డ్యూటీ అసిస్టెంట్స్ లేకపోతే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు ఆదేశించారు. ఆయన వెంట హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ శివబాలన గాంజన్, సీఎంఓ క్లింటన్ ఉన్నారు.

# నియంత పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం..!

**చంద్రబాబుకు న్యాయం జరిగే వరకు పోరాటాలు**
**వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి**
**రిలే నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే బీవీ**



దీక్ష సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వైసీపీ అధికార మదంతోనే అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేయించారని, నియంత పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, రాష్ట్రాన్ని విముక్తి కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాటాలు చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం 22వ రోజు రిలే నిరాహార దీక్షలు టీడీపీ శ్రేణులు చేపట్టారు. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే బీవీతో పాటు సీపీఐ జిల్లా నాయకులు కూడా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ ముమ్మాటికి కక్ష సాధింపు చర్యనని,అక్రమ కేసుల ద్వారా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. చంద్రబాబుకు ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఆయన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన చంద్రబాబు త్వరలో నిర్దోషిగా బయటకు వస్తారని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు చేసిన తప్పా అని నిలదీశారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతిమరక అంటని చంద్రబాబుపై బురదజల్లితే రాష్ట్రప్రజలు చూస్తూ ఊరుకోరని పేర్కొన్నారు. చంద్రబాబుకు తోడుగా ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబుపై తప్పుడుకేసులుపెట్టి అవినీతి మరక అంటించడం ఆసాధ్యమన్నారు. చంద్రబాబు నాయుడుకు ప్రజల నుండి వస్తున్న స్పందన దీనికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇటువంటి అక్రమ కేసులను భయపడాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగాముందుకు వెళ్లాలన్నారు. అలాగే బాబుతో నేను కార్యక్రమం స్థానిక 3వ వార్డులో మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి నాయకులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో పట్టణ, ఆయా మండలాల టీడీపీ నాయకులు కార్యకర్తలు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది

**డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**



దీక్షలో మాట్లాడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నయంత పాలన కొనసాగుతుందని, రాబోయే ఎన్నికలలో వైకాపాను రాష్ట్రం నుండి తరిమేందుకు ప్రజలు సన్నద్ధం అయ్యారని డోన్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బాబుతో మేము సైతం రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆర్ఎస్.రంగాపురం, బుక్కాపురం, రహిమాన్‌పురం, అంబాపురం గ్రామాల టిడిపి నాయకులు కూర్చున్నారు. ఈ దీక్షకు ధర్మారం మన్నె సుబ్బారెడ్డి సంఘీబావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారిలో లొడ్డశేఖర్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, రామమద్దయ్య, గుడిసె మద్దిలేటి, మనోహర్‌గౌడ్, రామస్వామి, ప్రసాద్, రాంకుమార్, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. దీక్షకు సంఘీబావం తెలిపిన వారిలో టిడిపి నాయకులు ఆలంకొండ నబి, మురళీకృష్ణగౌడ్, ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, రవీంద్ర నాయక్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు తదితరులు తెలిపారు.

# చంద్రబాబును విడుదల చేసేంత వరకు ఉద్యమం ఆగదు



ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మతో కలిసి ఉద్యమాలు చేస్తున్న మండల నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై ప్రభుత్వం అక్రమ కేసును బనాయిందని ఆయనను విడుదల చేసేంత వరకు ఉద్యమం ఆగదని టీడీపీ మండల నాయకులు కాకి సీతయ్య,టౌన్ ప్రెసిడెంట్ కురువ మల్లికార్జున,గాదిలింగ అన్నారు. ప్రభుత్వం కక్ష పూర్వకంగా చంద్రబాబుపై ఆక్రమ కేసును బనాయించినట్లు ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న నిర్వకాన్ని ప్రజలు చూస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతారని తెలియజేశారు. చంద్రబాబు నాయుడుని విడుదల చేసేంత వరకు టీడీపీ ఆలూరు నియోజిక వర్గ ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేస్తామని చెప్పారు,ఈ కార్యాక్రమంలో మండల నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికెళ్ళి జగన్ పథకాలను వివరించాలి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** వైఎపి సీడ్ జగన్ కార్యక్రమంలోభాగంగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికెళ్ళి ప్రజలకు జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్సిపి కార్యాలయంలో వైఎపి సీడ్ జగన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 5 మండలాల ఎంపిపిలు, జెడ్పిటీసీలు, మండల కన్వీనర్లు, సచివాలయ మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గడప కెళ్ళి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన ఆవశ్యకత గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## రేమట రోడ్డు నిర్మాణం పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టారని, అయితే ఉల్చాల నుంచి రేమట మధ్య రోడ్డు రెండుకిలోమీటర్ల మేర పెండింగ్‌లో ఉందని, పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆర్‌వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ కోరారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ ఈఈ సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రేమట గ్రామానికి గత నెల రోడ్డు నిర్మాణం చేపట్టారని, అయితే రోడ్డు నిర్మాణాన్ని పెండింగ్‌లో ఉంచారని, వెంటనే ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసంత్‌కుమార్, విజయ్ పాల్గొన్నారు.

## వైభవంగా దశమి మహోత్సవాలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్‌:** ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జాతీయ రహదారి పక్కన రంగమిట్టలపై వెలసిన శ్రీచింతలమునిస్వామి ఆలయంలో బుధవారం దశమి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీ చింతలమునిస్వామి, శ్రీ నల్లారెడ్డిస్వామి, శ్రీ మద్దిలేటిస్వాముల వారికి అభిషేకాలు జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు చేశారు. వివిధ గ్రామాల భజన బృందాల ఆధ్వర్యంలో భజనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగరంతోపాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

### జిల్లాస్థాయి కరాటే పోటీల్లో
## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ


మెడల్స్ సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్‌ :** నంద్యాల జిల్లా స్థాయి తీక్‌కునేదో కరాటే ఫెడరేషన్ వారు నిర్వహించిన పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్ ఎన్-4 చిన్నారులు 16 మంది విద్యార్థులు మెడల్స్, సర్టిఫికేట్స్ కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా మెడల్స్ సర్టిఫికేట్లు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 16 మంది విద్యార్థుల్లో ఐదుగురు బంగారు, ఆరుగురు వెండి, ఐదుగురు రజత పతకాలను సాధించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రాజశేఖర్‌ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ఐ కోటయ్య చౌదరి, సిబ్యాచ్ డీన్ ప్రసాద్, టెక్నో డీన్ పరిద్, ఎఓ చంద్రశేఖర్‌రెడ్డి, పెంచల్ రెడ్డి, ప్రైమరీ ఇన్‌చార్జి ఇందిర, రహమున్నిసా, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి శోభారాణిలు పాల్గొని అభినందించారు.

### గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు
## ఉచిత శిక్షణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్‌ :** కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు కెనరా బ్యాంకు స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుంచి 13రోజుల పాటు సీసీ టీవీ, కెమెరా అమరిక, రిపేరిలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిక్షణకు వయస్సు 18 సంవత్సరాల నుంచి 45సంవత్సరాల లోపు ఉండి చదవడం, రాయడానికి వచ్చి ఉండాలని, శిక్షణ కాలంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించబడుతుందన్నారు. ఈశిక్షణకు దరఖాస్తు చేసుకోవాలనుకొనే ఆసక్తి గల అభ్యర్థులు ఆరు ఫోటోలు, రేషన్‌కార్డు జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీ, విద్యార్హత జిరాక్స్ కాపీలు తీసుకుని సంస్థలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కల్లూరులోని తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న కెనరా బ్యాంకు హౌసింగ్ బోర్డు బ్రాంచ్‌పైన సంప్రదించాలన్నారు.

## కృష్ణగిరి ఇఓఆర్డీగా మురళీమోహన్



**కృష్ణగిరి మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల ఇఓఆర్డీ గా వి.మురళి మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కడప జిల్లాలో పనిచేస్తు కర్నూలు కి బదిలీ అయ్యారు.కర్నూలు కి బదిలీ అయిన ఆయనను కృష్ణగిరి ఇఓఆర్డీ గా జిల్లా అధికారులు నియమించారు.ఈ మేరకు కృష్ణగిరి ఇఓఆర్డీ వి.మురళిమోహన్ బాధ్యతలు స్వీకరించి విధులలో నిమగ్నమైయ్యారు.

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు
## ఆలూరు విద్యార్థిని ఎంపిక..


ఎంపికైన రేణుకాబాయ్..

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 7 నుండి 9వరకు కడప జిల్లా మైదుకూరులో జరిగే అండర్17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆలూరు గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన పి.రేణుకాభాయ్ ఎంపికైనట్లు ఎస్ఐజిఎఫ్ సెలక్షన్ కమిటి కర్నూలు వారు ప్రకటించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షాహినూర్,వైస్ ప్రిన్సిపాల్ మల్లికార్జునలు తెలిపారు. వారు మాట్లాడుతూ అక్టోబర్2న డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీస్ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ రేణకాభాయ్ కనబరచడంతో వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు.నిరుపేదం కుటుంబం నుండి పుట్టిన రేణుకా భాయ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయం అని అలాగే మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎన్నికై పాఠశాలకు,ఆలూరుకు మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

## మానవాళి మనుగడకు అడవులు ఎంతో అవసరం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** మానవాళి మనుగడకు అడవులు ఎంతో అవసరమని బేతంచెర్ల ఆర్ ఎస్ రంగాపురం బిట్ అధికారి జయమ్మ, అవుకు బిట్ అధికారి సురేంద్ర నాయుడులు అన్నారు. బుధవారం పట్టణ సమీపంలోని కస్తూరిభా పాఠశాల నందు వన్యప్రాణుల వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, వుణ్యప్రాణుల సంరక్షణపై జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను వన్యప్రాణులను సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని తెలిపారు. అడవులు ప్రకృతి పరంగా దట్టంగా ఉంటేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని త్రాగు, సాగునీరు పుష్కలంగా ఉంటాయని అన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోరే ప్రతిపక్షాలను వేధించడమే సీఎం ధ్యేయం


దీక్షలో మాట్లాడుతున్న భూమా బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధికారంలోకి వచ్చిన ప్రారంభంలోనే ప్రజావేదిక కూలి విధ్వంసానికి నాంది పలికిందని, సంక్షేమం పేరుతో పేదలందరికిని కొంతకాలం మభ్యపెట్టి అన్ని రకాలుగా వారిపై భారం మోపడం ప్రజా శ్రేయస్సు పక్కన పెట్టి ప్రతిపక్షాలను ప్రశ్నించే వారిని వేదించడమే పనిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షల్లో 22వ రోజు హిజ్రాలు మద్దతు పలికారు. తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో నియోజకవర్గంలోని వివిధ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ ప్రతినిత్యం రాష్ట్రంలో విధ్వంసాలు జరుగుతుంటే ప్రజలు శాంతి లేకుండా బతుకుతున్నారన్నారు. విద్యుత్ బిల్లులు పెంచి రేషన్‌కార్డులు రద్దు చేసి సంక్షేమ పథకాలను సగానికి త గ్గించి నవమోసాల ప్రభుత్వంగా వైసీపీ ప్రభుత్వం రికార్డు నమోదు చేసుకుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం, పార్టీ ఇంత కొద్ది సమయంలో ప్రజా వ్యతిరేకత చూపలేదని వైసీపీ పార్టీని రాబోయే ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు. తనపై వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత గమనించి చంద్రబాబు అరెస్టుకు ప్లాన్ చేశారన్నారు.అయితే జగన్ ఊహించని రీతిలో ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని చంద్రబాబుకు మద్దతుగా నిరసన వెల్లువెత్తుతున్నదని భూమా అన్నారు. రిలే నిరాహారదీక్షల ద్వారా మద్దతు పలికి బాబుకు మద్దతు పలకడం గొప్ప విషయమన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత మహిళలు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. సాయంత్రం దాకా కొనసాగిన దీక్షల్లో పాల్గొన్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో 8వ వార్డు ఇన్‌చార్జి సురేష్, 37వ వార్డు ఇన్‌చార్జి మంజుల వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ రవి గిరీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల వద్దకే వైద్యం ...
## ముఖ్యమంత్రి లక్ష్యం


తమ్మడపల్లె గ్రామంలో నూతన విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఎన్నో పథకాలను దరికి చేరుస్తూ వైద్యాన్ని మరింత చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదని శ్రీశైల నియోజకవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల దరికి చేరుస్తూ ఎనలేని సేవలను అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి గడపను ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది సందర్శించి ఆరోగ్య వివరాలను నమోదు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పాలన సాగుతుందన్నారు. అనంతరం తమ్మడపల్లె గ్రామంలో త్రాగునీటి కొరకు రూ. 32 లక్షలతోపాటు నూతన పైపులైన్ ఏర్పాటు చేసే కార్యక్రమానికి భూమి పూజ చేశారు. గ్రామాల్లో ఎరువుల కొరత ఉందని రైతులు తమ దృష్టికి తీసుకొని రాగా వ్యవసాయ అధికారులతో మాట్లాడి రేపటి లోగా భరోసా కేంద్రాల్లో ఎరువులు నిల్వ చేసి రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎంపిపి బుడ్డారెడ్డి యశ్వసిని, జడ్పీటీసీ మహేశ్వర్‌రెడ్డి, మహానంది దేవస్థాన చైర్మన్, మండల వైసీపీ అధ్యక్షులు కొమ్ము మహేశ్వర్‌రెడ్డి, తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను
### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడిఓ


వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రాణెమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆస్పరి మండల పరిధిలోని బిలేకల్లు గ్రామంలో గ్రామ సర్పంచు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో తహశీల్దార్ కుమార స్వామి పాల్గొని ఆరోగ్య కేంద్రాలను పర్యవేక్షించారు. అనంతరం ఎంపిడిఓ రాణెమ్మ, డాక్టర్ రఘురామిరెడ్డిలు మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కొనియాడారు. ప్రజలందరూ తప్పకుండా వారి ఆరోగ్య సమస్యలను ఆరోగ్య కేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకొని చికిత్సలు చేసుకోవాలని కోరారు. ఏ జబ్బు ఉన్న ఉచితంగా పరీక్షలతోపాటు చికిత్సలు చేస్తామన్నారు. ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రాలు మంచిగా ఉపయోగపడుతాయని, వాటిని ఉపయోగించుకొని వారి ఆరోగ్యాలను బాగు చేసుకోవాలని కోరారు. బీపీ, షుగర్ మొదలుకొని రక్త పరీక్షలు ఉచితంగా చేసి కంటి చూపును పరీక్షించి అద్దాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. కావున గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకొని వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహేష్, దుర్గాబాయి, గీతావాణి, ఈఓఆర్‌డి వీరా నరసింహారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మన్న, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, అంగన్‌వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శిల్పా

### - డాక్టర్లు దేవుళ్ళతో సమానం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపిలో ప్రభుత్వ వైద్య రంగం విప్లవాత్మక మార్పులతో సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా పయనిస్తుందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని సచివాలయం 1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొని ఆయన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్య పరీక్షలు, మందుల పంపిణీ వివరాలను స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ప్రతి గ్రామంలో జరిగే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 720 మంది పరీక్షలకు చేయించుకున్నారు. వీరిలో ఇసిజి 6, ఆరోగ్య శ్రీ క్రింద 10 మందికి రెఫర్ చేసినట్లు, 84 మందికి కంటి పరీక్షలు , 28 మంది గర్భిణీలు, చర్మ వ్యాధులు 12 మంది చూయించుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వంశీకృష్ణ, సర్దన్ వేణుగోపాల్, సాయికుమార్, సాయి ప్రదీప్, కృష్ణమూర్తి, సులోచన, సిహెచ్ఓ నాగేశ్వరరావు, కాంతారావు నాయక్, మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, సులేమాన్, మదీనా షంషీర్ ఆలీ, గోవర్ధన్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి శంకర్ నాయక్, మండల అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష

## – ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్షఅని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నన్నూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఈ పథకం కింద ఎలా వైద్యం అందుతుందో వివరించారు. అనంతరం అవ్వ, తాతలకు కళ్ళద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శివనాగప్రసాద్, విద్యుత్ ఏఈ ప్రసాద్‌రెడ్డి, ఈఓఆర్డీ సుబ్బరాయుడు, కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఉప్పలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ సారధి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ పాలన అత్యంత పారదర్శకంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో కూడా జగన్‌ను గెలిపించుకుందామన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో వారికి అందిస్తున్న పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు.

# ప్రతి పేదవాడికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా : ఎమ్మెల్యే



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** వివిధ రకాల రోగాలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పత్తికొండ నియోజకవర్గంలో పండుగలా సాగుతుందని ఎమ్మెల్యే శ్రీదేమ్మ అన్నారు. బుధవారం మారెళ్ళ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, హరిత, స్థానిక వైసీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరగౌడ్, మంకీ లింగన్న, గణమద్దిలేటి, బాలు, చంద్ర, బత్తిని రమేష్ ఎమ్మెల్యేకు ఘనంగ స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ ఈ పథకం పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, అంకాలప్ప, వీఆర్వో నాగలక్ష్మి, హెల్త్ కార్యదర్శి శ్రీదేవి, పార్టీ సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుగ్గలి మోహన్‌రెడ్డి, మైనార్టీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి హుసేని, మండల కో–ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష, వైసీపీ నాయకులు రాతన మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి, రామకొండ సుధాకర్‌రెడ్డి, లంకాలపల్లి హనుమంతరెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, లింగనేనిదొడ్డి గిడ్డయ్య, చిరంజీవి, రంగడు, లక్ష్మణస్వామి, నవీన్‌పాటి పాల్గొన్నారు.

# దేవాదాయ భూములను ఆన్‌లైన్ చేయించండి

## – దేవాదాయ, ధర్మదాయ శాఖ డీసీ గురుప్రసాద్

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని భూముల వివరాలను ఆన్‌లైన్ చేయించాలని ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని కృష్ణానగర్‌లో ఉన్న డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల అసిస్టెంట్ కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ గురుప్రసాద్ మాట్లాడుతూ 2023–24సంవత్సరానికి దేవాదాయ పరిధిలోని భూముల కౌలును సకాలంలో వసూలు చేయాలని పేర్కొన్నారు. ఆయా ఆలయాల పరిధిలోని సత్రాలు, దుకాణాల నుంచి వచ్చే అద్దెలను వసూలు చేయాలన్నారు. ఇప్పటి వరకు అడిట్ కాని ఆలయాలను అధికారులతో అడిట్ చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల అసిస్టెంట్ కమిషనర్లు ఎం.రామాంజనేయులు, సుధాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్‌లు పాండురంగారెడ్డి, ఇందిరాశాంతి పాల్గొన్నారు.



వైద్య పరికరాలు అందజేస్తున్న దృశ్యం

# జీజీహెచ్‌కు వీల్‌చైర్స్, స్ట్రక్చర్స్, బీపీ ఆపరేటర్స్ విరాళం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు బుధవారం శ్రీ సద్గురు దత్త కృపాలయం రూ.5లక్షలు వీల్‌చైర్స్, స్ట్రక్చర్స్, బీపీ ఆపరేటర్స్, సెక్షన్ ఆపరేటర్స్ విరాళంగా అందజేసింది. ఆసుపత్రిలో దాదాపుగా 12ఏళ్లుగా రోగులకు క్రమం తప్పకుండా మధ్యాహ్నం 800ల నుంచి 1,200మందికి రుచికరమైన భోజనం అందిస్తుంది. శ్రీ సద్గురు దత్త కృపాలయంకు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హేమనళిని, వెంకటరమణ, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్, శ్రీ సద్గురు దత్త సేవా సిబ్బంది మల్లారెడ్డి, శ్రీధర్, రాకేష్ పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నందవరం ) :** రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక భరోసాను కల్పించిన ఘనత మా వై కాప ప్రభుత్వానికి దక్కుతుందని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలోని గురజాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్ని ఆర్థిక అడ్డంకులు వచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దారని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామంలోనే విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు, వ్యవసాయ సామగ్రి అందిస్తున్నారని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వేంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, సర్పంచ్, కన్వీనర్లు, గృహా సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్షతో

# పేదలకు మెరుగైన వైద్య సేవలు

## డిఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రామగిడ్డయ్య



కొంగనపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రామగిడ్డయ్య

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి రామగిడ్డయ్య అన్నారు. బుధవారం ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కొంగనపాడు గ్రామంలో జరుగుచున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును డిఎంహెచ్‌ఓ డా రామ గిడ్డయ్య పరిశీలించారు. అక్కడికి వచ్చిన పేషెంట్లు అందరినీ పరామర్శించి వైద్య సేవలు అందు తున్నాయా లేదా అని ఆరా తీశారు. పేషంట్లందరికీ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అన్ని అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. పేద ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందాలని వైద్యాధికారులకు తెలిపారు . ఆశ ఏఎన్ఎం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలో వారిని మెడికల్ క్యాంపునకు తీసుకురావాలని తెలిపారు. మరి అన్ని జాతీయ ప్రోగ్రామ్స్ అన్నియు 100 శాతం పూర్తయ్యే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో వైద్యులు వైద్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం ఆశ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## – ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చట్నేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, అంగన్‌వాడి కేంద్రంలో టీ టీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా రాంపురం రెడ్డి సోదరులకు చట్నేపల్లి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు, టీటీడీ బోర్డు సభ్యులకు శాలువలు కప్పి గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ భీమ్‌రెడ్డి, ఇంచార్జి విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచు అంజిని, ఉప సర్పంచు వీరనాగప్ప, ఎంపిటీసీ సభ్యులు రామాంజనేయులు, నాయకులు అల్లింగప్ప, వెంకటేష్, మల్లికార్జున, నరసింహా, హనుమేష్, ఎస్.ఐ వేణుగోపాల్‌రాజ్, పంచాయితీరాజ్ ఎఈ ఆశ్వర్థమా, ఏడిఈ నరసింహా, ఏడిఏ మహ్మద్ ఖాద్రీ, ఏఓ శివశంకర్, ఎఈఓ నరసింహా, సీడీపీఓ నాగమణి, సూపర్ వైజర్ నాగలక్ష్మి, సర్వేయర్ హరి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఇంట ఆరోగ్యం

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- జగన్ ప్రభుత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో కార్యక్రమంతో ప్రతి ఇంట ఆరోగ్యం ఉంటుందని శ్రీశైల ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మండలంలోని బి కోడూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య ఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చినట్లు తెలిపారు. ఏపిని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని, ఆయన హాయాంలో వైద్య ఆరోగ్యశాఖలో ఏకంగా 51వ వేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి గ్రామస్థాయి నుంచే మెరుగైన వైద్య సేవల కోసం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి పేదలకు వారి ఆరోగ్యంపై భరోసా ఇచ్చారన్నారు. బి కోడూరు మెడికల్ క్యాంపులో 572 మంది రోగులకు చికిత్సలు అందజేశామని 18 మందికి కళ్ళ జోడులు, 9 మంది రోగులకు మెరుగైన వైద్య చికిత్సల కోసం రెఫర్ చేశారని వైద్యాధికారులు డా.కిరణ్, డా. భావనలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, జేసిఎస్ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు**

తప్పు చేసిన వారికి చట్టం ముందు శిక్ష తప్పదని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. 371 కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ క్యాంపులో చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంలో తమ ప్రభుత్వ పాత్ర లేదని తెలిపారు. తాను నీతి పరుడినని చెప్పుకుంటూ ప్రజాధనాన్ని లూటీ చేశారని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. అన్ని ఆధారాలతోనే సిఐడి అధికారులు చంద్రబాబును అరెస్ట్ చేశారని తెలిపారు. చంద్రబాబును అరెస్ట్ చేసినంత మాత్రనా ప్రజల్లో సానుభూతి పెరుగుతుందనడం హాస్యాస్పదమని, వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వమే అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు.

# బీఎల్‌వోలు ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించండి

**– జిల్లా కలెక్టర్ జి.సృజన**



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** బీఎల్‌ఓలు ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సరైన డాక్యుమెంటేషన్ ఉండాలని, ఫార్మ్ 6, 7, 8 డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఎటువంటి తప్పులు లేని ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.సృజన, ఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై ఈఆర్‌ఓలు, బీఎల్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దానికి సరైన డాక్యుమెంటేషన్ ఉండాలన్నారు. సుమోటో అడిషన్స్, డిలిషన్స్ చేయకూడదన్నారు. డూప్లికేట్, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన ఓటర్లు, డెత్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో మధుసూధన్ రావు, ఈఆర్‌ఓ రమ, డీపీవో నాగరాజునాయు డు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# జగన్ నిరంకుశ పాలనను ప్రశ్నించేందుకే ప్రజా క్షేత్రంలోకి

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జగన్ నిరంకుశ పాలనను ప్రశ్నించేందుకే ప్రజా క్షేత్రంలోకి నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి వచ్చారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ నాయకత్వంలో నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరాన్ని బుధవారం వై.నాగేశ్వరరావుయాదవ్‌తో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్టు 25రోజులు కావస్తున్న ఎలాంటి ఆధారాలు బయటపెట్టలేకపోయారన్నారు. కోర్టు ఆధారాలను ఇవ్వాలని చెప్పినా ఇంతవరకు ఆధారాలు సమర్పించలేదన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన తానేదో గొప్ప పనిచేశానని జగన్ విర్రవీగుతున్నారన్నారు. చంద్రబాబు అక్రమ కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. పార్టీ నాయకులు గున్నామార్క్, నాగరాజుయాదవ్, అబ్బాస్, నంది మధు, పరమేష్, మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి, పాలారాజ్, చిన్నమ్మి, వినోద్, ప్రభాకర్, వలి, ఆనంద్‌బాబు, కిరణ్, రామక్రిష్ణ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

# సంసాద్ ఆదర్శ గ్రామ యోజన పనులు వెంటనే పూర్తి చేయండి

**– అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వద్దు – ఎంపీ, కలెక్టర్**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎంపీ, తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంసాద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద జిల్లాలో ఎంపిక చేసిన ఐదు గ్రామ పంచాయతీలలో పనులు మంజూరై చేపట్టిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి ఇన్‌చార్జి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో సంసాద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌తో కలిసి సమీక్షించారు. ఈసమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తోగూరు ఆర్ధర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సంసాద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎంపిక చేసిన నంద్యాల మండలంలోని చాబోలు, జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల, ఉయ్యాలవాడ మండలంలోని బోడెమ్మనూరు, గోవిందపల్లె, కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు గ్రామాల్లో మంజూరై చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ నిధుల కింద 101 పనులు మంజూరయ్యాయని చేపట్టిన పనులకు ప్రాముఖ్యత ఇచ్చి రాబోయే రెండు నెలల కాలంలో వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని చాబోలు 30 పనులకు గాను 23పనులు పూర్తికాగా 7 పనులు పురోగతిలో ఉన్నాయని, జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామ ంలో 13 పనులకు ఆను 4 పూర్తికాగా 9పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఉయ్యాలవాడ మండలంలోని బోడెమ్మనూరు గ్రామంలో 18 పనులు, ఉయ్యాలవాడ మండలంలోని గోవిందపల్లె గ్రామంలో 10 పనులు పూర్తయ్యాయన్నారు. అలాగే కోవెలకుంట్ల మండ లంలోని రేవనూరు గ్రామంలో 30పనులకు గాను 4 పూర్తికాగా 26పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పిఎంజిఎస్‌వై కింద సెంట్రల్‌ఫండ్స్ కింద వినియోగిస్తే ముందుగా మాకు తెలపాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపికైన ఐదు గ్రామాల్లో చేపట్టిన పనులను ఇన్‌చార్జి అధికారులు బాధ్యతను తీసుకుని పనిచేయాలన్నారు. ఎంపీ లాడ్స్ కింద సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, కచ్చారోడ్లు , వంతెనలు తదితర పనుల నిమిత్తం మంజూరు చేసిన పనులను వెంటనే పూర్తి చేసిన పనులను వెంటనే పూర్తి చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడం, మెరుగైన ప్రాథమిక సౌకర్యాలు, అధిక ఉత్పాదకత, జీవనోపాధి అవకాశాలు, విస్తృత సామాజిక సమీకరణ తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఎంపిక చేసిన ఐదు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎస్ఈ రామ్మోహన్, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైల మహాక్షేత్రం శివశక్త్యాత్మకమం



సామవేదం షణ్ముఖశర్మ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రం శివశక్త్యాత్మకమని, ఇక్కడ ఆదిపరాశక్తే భ్రమరాంబా దేవిగా వెలిసిందని సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు.హిందూ ధర్మప్రచారములో భాగంగా దేవస్థానం నిర్వహిస్తున్న బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ 'శ్రీశైల మహిమా విశేషాలు' ప్రవచనాలలో నాలగవనాటి ప్రవచనాలు బుధవారం కొనసాగాయి.ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ప్రవాచకుల వారు తమ ప్రవచాన్ని ప్రారం భించారు.లోకకంతకుడైన అరుణాసురుని సంహరించడానికై జగన్మాత తేజోమయమైన భ్రమర రూపాన్ని ధరించిందన్నారు. విశ్వానికి క్షేమం కలిగించడానికై దుష్టశక్తులను దును మాడి, దేవతలు,ఋషులు ప్రార్థనల మేరకు భూమిపై భ్రామరీరూపంలో ఉండడానికి నిశ్చయించుకుందన్నారు.అప్పటికే జ్యోతిర్లింగధామమైన శ్రీశైలాన్ని తన పీఠంగా ఎంచుకుని, శ్రీ భ్రమరాంబాదేవి ఈ కొండపై స్థిరనివాసం ఏర్పరచుకొని భక్తులను అనుగ్రహిస్తుందన్నారు. తపస్సిద్ధికి, ఇష్టప్రాప్తికి అత్యంత శక్తిమంతమైన క్షేత్రం శ్రీశైలమన్నారు.మనస్సుకు, మాటకు అందని పరతత్త్వానికి ఈ క్షేత్రం ప్రతీక అని పేర్కొన్నారు.

# వాహనదారులు భద్రతా నిబంధనలు పాటించాలి



జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** వాహనాల్లో ప్రయాణించే వాహనదారులు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రధానంగా ఆటోలు, బైక్‌లలో పరిమితికి మించిన ప్రయాణాల ద్వారా అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణ కొరకు ప్రతి రోజు విజబుల్ పోలిసింగ్‌లో ఆటోలలో, బైక్‌లపై పరిమితికి మించి ప్రయాణీకులను చేరవేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలను జారీ చేశారు. విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో త్రీ టౌన్ సీఐ నరసింహులు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌లో ఐదు ఆటోలను సీజ్ చేసి రవాణా శాఖ అధికారులకు అప్పగించామన్నారు.

# చంద్రబాబు కోసం తెదేపా శ్రేణులు ప్రాణ త్యాగానికైనా సిద్ధం



**ఆలూరు,మేజర్ న్యూస్:** తెదేపా అధినేత చంద్రబాబు కోసం టిడిపి కార్యకర్తలు, నాయకులు ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆలూరు టిడిపి ఇంచార్జి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం ఆలూరులో చంద్రబాబుకోసం 24వ రోజు చేపట్టిన రిలేదీక్షలో వారు మాట్లాడుతూ చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మోసం చేయలేదని చాలామందికి ఉపాధి కల్పించారని ఐ.టి ఉద్యోగులు,ఇతర రాష్ట్రాల నాయకులు గొంతెత్తి చెబుతున్నా ప్రభుత్వం ఆయనను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని కేవలం వ్యక్తిగత కక్ష్యతోనే చంద్రబాబును జైల్లో ఉంచారని అన్నారు. అలాగే చంద్రబాబును విడుదల చేయకపోతే ఉరి వేసుకోవడానికి సిద్ధమని తెలుగు యువత నాయకులు వడ్డే పెద్దయ్య, రాముయాదవ్,ప్రభాకర్,రంగస్వామి,మసాలజగన్, రాఘవేంద్ర యాదవ్,అంజి,అంబన్న, మనోహర్ యాదవ్‌లు అంబెద్కర్ సర్కిల్ ముందు గొంతుకు ఉరి వేసుకొని నిరసన చేపట్టారు.అలాగే ఇంటింటికి వెళ్లి చంద్రబాబు కోసం యువకుల ఎటువంటి ప్రానత్యాగాలు చేసుకోవద్దని యువకులకు కోట్ల సుజాతమ్మ సూచించారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవేంద్ర, డాక్టర్‌తిమ్మయ్య, రఘురెడ్డి,మండలకన్వీనర్లు తిప్పయ్య,అశోక్‌యాదవ్, షేక్షావలి,కిష్టప్ప,గోపాల్, సర్పంచ్ మోహన్‌రాజ్,యల్లప్ప,బెంగుళూర్ కిషోర్,ఐకాంత్,జలంధర్,ఎంపిటిసినరసన్న, రామకృష్ణ, శేషాద్రినాయుడు, వీరేశప్ప,బాలరాజు, వెంకటేష్ నాయక్,రఘు,కృష్ణకుమారిచౌదరిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై చర్చకు రె"ఢీ"

**– శిల్పాకు భూమా సవాల్ – బాధితులకు అండగా నిలవడం తప్పా..**

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అభివృద్ధిపై ఎక్కడైనా ఏ సెంటర్‌లోనైనా చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే శిల్పాకు సవాల్ విసిరారు. బొగ్గులైన్ బాధితులకు అండగా నిలవడం తప్పా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హాయాంలో ఏడాదిన్నరలో జరిగిన అభివృద్ధి వైసీపీ హాయాంలో నాలుగున్నర ఏళ్ళలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని వెల్లడించారు. భూమా స్వగృహంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే శిల్పా పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన అంశాలను ఆయన తీవ్రంగా ఖండించారు. సండే ఎమ్మెల్యే నంద్యాలలో స్థానికంగా ఉండి నిజాలు మాట్లాడాలని చురకలు అంటించారు. బొగ్గులైన్ నిర్వాసితులకు టీడీపీ పక్షాన అండగా నిలవడంతో జీర్ణించుకోలేక తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. బాధితుల పక్షాన న్యాయం కోరుతుంటే వందలాది పోలీసులను ఎందుకు పంపారని ప్రశ్నించారు. అభివృద్ధికి టీడీపీ అడ్డు పడదన్నారు. బాధితులకు వసతులు కల్పించి ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పార్కులు, వంతెనలు, రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడితే సండే ఎమ్మెల్యే తాను చేసినట్లు పదే పదే చెబుతున్నారన్నారు. అభివృద్ధిపై కోర్టులకు వెళ్లి అడ్డు పడుతున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. నీచమైన అబద్ధాలు చెప్పడం ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. మెడికల్ కళాశాల స్థల సేకరణ విషయంలో తాను అడ్డు పడ్డానని చెప్పడం తగదన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తే గెలిచానని చెబుతున్నారని, అదే ఎన్నికల్లో జగన్ నంద్యాలకు వచ్చి ఏదో చేయాలని అనుకుంటే మీరు గెలిచారా అని భూమా ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో శిల్పా మోహన్‌రెడ్డిని తనపై నిలబెట్టాలని ఎవరు గెలుస్తారో చూద్దామన్నారు. డబ్బుతో రాజకీయం చేస్తున్నావని, డబ్బు లేకుండా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి నాపై గెలిచే దమ్ము శిల్పా కుటుంబానికి ఉందా అని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో మీ వైస్ చైర్మెన్ టీడీపీ అభ్యర్థులను పశువులు కొన్నట్లు కొన్నామని చెబుతుంటే రేపు ప్రజలను పశువులతో పోలుస్తారా అని ఇదేనా శిల్పా రాజకీయమంటూ ఎద్దేవా చేశారు. మా చిన్నాన్న మాజీ మంత్రి ఫరూక్ మంచి స్నేహితులన్నారు. తాను నంద్యాల రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఫరూక్‌కి చెప్పకుండా ఏ పని చేయ్యడం లేదన్నారు. ఆయన పై గౌరవం ఉందన్నారు. ఫిరోజ్‌ను అప్పుడు, ఇప్పుడు అన్నలాగా భావిస్తున్నానన్నారు. మాపై బురద జల్లె ప్రయత్నాలు మానుకోవాలన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి